


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 27 జూన్ 2025 - పేజీలు 8





## గంజాయి, డ్రగ్స్‌పై
# యుద్ధం ప్రకటిస్తున్నా

- మాదక ద్రవ్యాలు విక్రయిస్తే ఆస్తుల జప్తు
- ప్రజా పోలీసింగ్ తో గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీ
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డీ-అడిక్షన్ సెంటర్లు
- సెలబ్రిటీలు, ఇన్ ఫ్లూయెన్సర్లు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం చేయాలి
- గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా గుంటూరులో 'డ్రగ్స్ వద్దు బ్రో' వాకథాన్
- వాకథాన్, సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- డ్రగ్స్, గంజాయిలపై ఫిర్యాదులకు వాట్సప్, టోల్ ఫ్రీ నెంబర్లను ఆవిష్కరించిన సీఎం
- వాట్సప్ నెంబరు 8977781972, టోల్ ఫ్రీ నెంబరు 1972

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినదించింది. డ్రగ్స్, గంజాయిపై యుద్ధం ప్రకటిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ యుద్ధానికి ఎవరైనా అడ్డువస్తే తొక్కుకుంటూ వెళ్తామని హెచ్చరించారు. గుంటూరులో ఫీవర్ ఆస్పత్రి జంక్షన్ నుంచి మిర్చి దాబా వరకు గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో బ్యానర్ పట్టుకుని సీఎం నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటూ ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ మిగతా 3వ పేజీలో



# తమ్ముళ్లూ.. .ఇక పదండి..!

తెదేపా ఎమ్మెల్యేలు, ఎంపీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త టాస్క్ విధించాడు. పదండి ముందుకు .. పదండి తోసుకు.. పదండి! అంటూ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. జూలై 1 నుండి రెండు నెలల పాటు ఎమ్మెల్యేలు ప్రజల్లోనే ఉండాలని వారి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ టాస్క్ లో వెనుకంచే వేస్తే వచ్చే ఎన్నికల్లో టికెట్ లేదు.. పక్కన పెడతాను... ఎమ్మెల్యేల మీద ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదంటూ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, అవి ప్రజలకు ఎలా అందుతున్నాయి? ఇంకా ఏం కావాలని కోరుకుంటున్నారు తెలుసుకొని పార్టీలకతీతంగా పనిచేయాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్ సైట్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ టాస్క్ నుంచి కేంద్ర మంత్రులకు మాత్రమే మినహాయింపు ఇచ్చారు. ప్రజా సమస్యలు, పరిష్కారం చేసిన వివరాలు, ప్రజలు చేస్తున్న విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు వెబ్ సైట్ లో పొందుపరచాలని కూడా సీఎం ఆదేశించారు. మరి సీఎం చంద్రబాబు నాయుడు పెట్టిన ఈ కొత్త పరుగు పందెంలో పరుగిడి ఎంత మంది ఎమ్మెల్యేలు తమ అని తీరును మెరుగుపరచుకొని సీఎం మన్ననలు పొందుతా వేచి చూద్దాం..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అన్నట్టుగా టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు సీఎం చంద్రబాబు టార్గె ట్లు విధించారు. పదండి ముందుకు .. పదండి తోసుకు.. పదండి! అన్నట్టుగా టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు సీఎం చంద్రబాబు టార్గెట్లు విధించారు. జూలై 1 నుంచి రెండు మాసాల పాటుప్రజల మధ్య ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తు న్న సేవలు, చేస్తున్న సంక్షేమం, ఇస్తున్న పథకాలు.. పనితీరుఇలా.. అన్ని కోణాల్లోనూ ప్రజలకు వివరించాలని ఆయన పేర్కొ న్నారు. దీనిలో మిగతా 3వ పేజీలో

- ప్రజల్లోకి వెళ్ళండి సమస్యలు తెలుసుకోండి
- జూలై 1 నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు జనాల్లో ఉండాల్సిందే
- సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలకు సరికొత్త టార్గెట్
- తాజా సర్వేల ఎఫెక్ట్
- ఇందుకోసం ప్రత్యేక వెబ్ సైట్ రూపకల్ప న
- ఈ టాస్క్ లో పరుగులు తీయకపోతే ఇక పక్కన పెట్టడమే...

## రాష్ట్ర సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. టెండర్లలో ఎల్ 1గా నిలిచిన సంస్థలకు బిడ్లు ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటిగ్రేటెడ్ ఏపీ సెక్రటేరియట్, హెచ్ఓడీ కార్యాలయాల (జిఏడి టవర్) నిర్మాణ టెండర్లను ఎన్సీసీ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. ఈ సంస్థ రూ.882.47 కోట్లతో సచివాలయంలోని జీఏడీ టవర్‌ను నిర్మించనుంది. ఇంటిగ్రేటెడ్ సచివాలయంలోని 1, 2 హెచ్ఓడీ టవర్ల నిర్మాణ పనులను షాపూర్ జీ పల్లోంజి సంస్థ దక్కించుకుంది. రూ.1487.11 కోట్ల వ్యయంతో ఈ టవర్ల నిర్మాణ పనులు చేపట్టనుంది. ఇంటిగ్రేటెడ్ సచివాలయంలోని 3, 4 హెచ్ఓడీ టవర్ల నిర్మాణ పనులను లార్సెన్ అండ్ టౌబ్రో లిమిటెడ్ దక్కించుకుంది. రూ.1303.85 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టనుంది. ఎల్ 1 బిడ్డర్లకు ప్రతిపాదిత పనులు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేశ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## బాలకోటయ్య దేవస్థానం వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు విద్యుత్ శాఖ ఎస్ ఈ సర్కిల్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. కోటప్పకొండ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నుండి కొండపై బాలకోటయ్య దేవస్థానం వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు పలు సమస్యల గురించి చర్చించారు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని కోరారు

## డ్రైవర్ల శిక్షణ స్కూల్‌లో 20వ బ్యాచ్ శిక్షణ ప్రారంభం

నరసరావుపేట, మేజర్ న్యూస్ : **నరసరావుపేటలోని ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ల శిక్షణ స్కూల్‌లో ఇప్పటివరకు 19 బ్యాచ్‌ల శిక్షణ విజయవంతంగా పూర్తయింది. 20వ బ్యాచ్ శిక్షణ తదుపరి వారంలో ప్రారంభం కానుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో చేరి నైపుణ్యం పొందవచ్చు.అర్హతలు: అభ్యర్థులు తప్పనిసరిగా లైట్ వెయిట్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మరియు లైసెన్స్ పొంది కనీసం ఒక సంవత్సరం పూర్తి కావాలి. శిక్షణ ఫీజు రూ. 23,000గా నిర్ణయించబడింది.ఆసక్తిగల అభ్యర్థులు డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావును 995922548 నంబర్‌లో సంప్రదించవలసిందిగా కోరారు.**

## ఇకపై అన్నింటికీ ఒకటే ఎమర్జెన్సీ నెంబర్.. కొత్త నెంబర్ ఇదే !

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎక్కడ చేసినా అమ్మాయికి ఆఫీస్ లో ఉన్న అక్కడేగా దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చింది. ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే టోల్‌ఫ్రీ నంబర్ – 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పోలీస్ సహాయం (100), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181).. బాలల హక్కుల పరిరక్షణ (1098), ప్రకృతి విపత్తుల (1077) వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ – 112 కొనసాగనుంది. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా.. సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి రాష్ట్రంలో 112 నంబర్‌ను యాక్టివ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. 112 నంబర్‌కు ఫోన్ చేయగానే, కాల్ కేంద్రం లొకేషన్‌ను జీపీఎస్ ఆధారంగా ట్రాక్ చేసి.. సంబంధిత పోలీస్ స్టేషన్, అంబులెన్స్ లేదా ఫైర్ సర్వీసులకు సమాచారం పంపుతుంది. అత్యవసర పరిస్థితుల్లో రిస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతులు, టెక్నాలజీ టూల్స్‌తో వ్యవస్థను అప్‌గ్రేడ్ చేశారు. కాల్‌కు స్పందించడానికి ప్రత్యేకంగా ట్రెయిన్డ్ సిబ్బంది 24/7 విధులలో నియమితులయ్యారు. ఆండ్రాయిడ్ లేదా %ఊూ% స్మార్ట్‌ఫోన్లలో ప్యానిక్ బటన్ని నొక్కినట్లయితే వెంటనే 112కు కాల్ అవుతుందని స్పష్టం చేశారు. అలాగే 112 ఇండియా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసుకున్నట్లయితే... ఒకే టచ్‌తో పోలీసులు, అంబులెన్స్, ఫైర్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మహిళల కోసం ప్రత్యేకంగా %బూూ% ఫీచర్లు, ఫేక్ కాల్ సిస్టమ్ వంటి భద్రతా ఫీచర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. మరోవైపు స్కూళ్లు, కాలేజీలు, కమ్యూనిటీ హాల్స్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా, పత్రికలు, టీవీ చానళ్లలో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ అవగాహన వాహనాల ద్వారా సమాచారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.

# ప్రజా చైతన్యంతోనే మాదక ద్రవ్య రహిత సమాజం

### జార్ఖండ్ రాష్ట్ర మాజీ డిజిపి ఎం.వి.రావు ఐపీఎస్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజా చైతన్యంతో, పౌర సమాజ కృషితో, బలమైన రాజకీయ సంకల్పంతోనే మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించుకోగలమని జార?ండ్ రాష్ట్ర మాజీ డిజిపి మండవ విష్ణువర్ధనరావు పేర్కొన్నారు. ఈనెల 26వ తేదీ గురువారం ఉదయం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగము మరియు అక్రమ మానవ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ డిజిపి మండవ విష్ణువర్ధనరావు ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా,పంపిణీలు అతిపెద్ద నెట్ వర్క్ తో లక్షలాది కోట్ల రూపాయలతో సంఘటితంగా డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని, ఫిలిప్పీన్స్ లాంటి దేశాలల్లో ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. కుటుంబంలో ఒక వ్యక్తి మత్తు పానీయాలకు బానిసైతే ఆ కుటుంబమే పతనమౌతుందన్నారు. కుటుంబ సభ్యులు కుటుంబంలోని పిల్లలను నిరంతరం గమనించాలన్నారు. కుటుంబ సభ్యులు ఎక్కువ సమయం పిల్లలతో గడిపి వారిలో సామాజిక చైతన్యాన్ని నింపాలన్నారు. నార్కోటిక్ వ్యాపారము ఒక ఆర్గనైజింగ్ క్రైమ్ గా మారిందన్నారు . పోలీసులను ప్రజల నుండి ప్రభుత్వ పెద్దలను కాపాడటానికి ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పానీయాల వినియోగం వలన నేరాలు ,హత్యలు ,అత్యాచారాలు పెరుగుతున్నాయని తెలిపారు. మత్తు పానీయాల మత్తు కన్నా మతం మత్తును రాజకీయ నేతలు ప్రజలలో విపరీతంగా పెంచుతున్నారని వివరించారు. సినిమాలు ,పబ్బులు మత్తు పానీయాల వినియోగాన్ని పెంచుతున్నాయని తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మాదక ద్రవ్యా ల దుర్విని యోగంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందన్నా రు. ప్రపంచంలో మ త్తు పానీ యాలకు 80 కోట్ల మంది, ఇండియాలో 15 కోట్ల మంది, ఆంధ్రప్రదేశ్ లో 80 లక్షల మంది అలవాటు కలిగి ఉన్నారన్నారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో వందలాది ఎకరాల్లో గంజాయి పంట సాగు చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని సమూలంగా నిర్మూలించలేక పోతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ భారతదేశ మొత్తానికి గంజాయిని అందిస్తుందన్నారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం మత్తు పానీయాల దుష్ఫలితాలను వివరిస్తూ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు ఒక ప్రకటన సైతం విడుదల చేయలేదన్నారు. మరొకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ రకాల ఈవెంట్ లను నిర్వహిస్తూ వందలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. హై స్కూల్ పాఠ్యాంశాలల్లో మత్తు పానీయాల పై ఒక పాఠం ప్రచురించాలన్నారు. ఈగల్ టీం ను మరింత పటిష్టపరిచి ఆర్థిక వనరులను కేటాయించి మత్తు పానీయాలపై యుద్ధం ప్రకటించాలని తెలిపారు. బెల్ట్ షాపులను, బహిరంగ మద్య సేవనాన్ని అరికట్టాలని ,ప్రతి టోల్ గేట్ దగ్గర బ్రీత్ ఎనలైజర్స్ లతో ర్యాండం గా డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి రోడ్ ప్రమాదాలను నివారించాలన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ మత్తు పానీయాల అమ్మకం అతిపెద్ద అంతర్జాతీయ వ్యాపారంగా మారిందన్నారు. మత్తు పానీయాలను తీసుకునే వారిని, అలాంటి వ్యాపారం చేసే వారిని సమాజం నీచంగా చూస్తూ అసహించు కోవాలని కోరారు. దీనిని నైతిక సమస్యగా భావించి సమాజం మొత్తం ఉద్యమిస్తేనే మాదక ద్రవ్యాల రహిత సమాజం సాధ్యమౌతుందన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని నిందిస్తూ సమయం వృధా చేయకుండా మత్తు పానీయాలపై త్రికరణ శుద్ధితో కృషి చేయాలన్నారు. హై స్కూల్ స్థాయి నుండి కళాశాలలు, యూనివర్సిటీల స్థాయి వరకు మత్తు పానీయాల అమ్మకాలు, విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, మానవత చైర్మన్ పావులూరి రమేష్, కార్యదర్శి సతీష్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ్ రెడ్డి, దీక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అడ్వకేట్ యడ్ల వల్లి కృష్ణ, కోవిడ్ ఫైటర్స్ నేత ముజీబ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మహిళ ఆర్థిక ప్రగతికి చేయూత అభినందనీయం

### తెదేపా ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని కాపు కల్యాణ మండపంలో ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఎస్సై బట్టా ప్రసాద్ యాదవ్, కోటేశ్వరమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వయంవృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అనేక ఉపాధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకుని బట్టా ప్రసాద్, కోటేశ్వరమ్మ దంపతులు 35 మందికి కుట్టుమిషన్లు అందించడం గొప్ప విషయమన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు వీటిని సద్వినియోగం చేసుకుని కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఇప్పటికే 80 శాతం అమలు చేశామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏడాది కాలంలో కనీవినీ ఎరుగని



ప్రగతికి బాటలు వేశామని, ఇది కూటమి ప్రభుత్వ ఘనత అని చెప్పారు. మహిళల అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి బాటలు పరిచింది తెలుగుదేశం పార్టీ%జ% మాత్రమేనని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి, వారి జీవనోపాధుల మెరుగుదలకు బీజం వేశారని తెలిపారు. ఇప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా లక్షల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, తాళ్ల వెంకటేష్ యాదవ్, జాగర్లమూడి శ్రీనివాస్, ఇర్రి సాయి, బట్టా కోటేశ్వరమ్మ, అల్లం బాజీ, జ్యోతుల జస్వంత్, బట్టా రాజా, జడ సురేష్, మాదాసు శేఖర్, ఐలా శ్రీనివాస్, కొలగాని సుబ్బారావు, గాలి సతీష్, కందుకూరి వెంకట్, కురాకుల ప్రభాకర్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, షైక్ రియాజ్, సయ్యద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఆర్ అండ్ జెసి కాలేజీకి నేడు రానున్న సీఎం చంద్రబాబు నాయుడు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 27న(శుక్రవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిందాల్ అర్బన్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పరిశీలన, ఆర్వీఆర్ అండ్ జేసి కాలేజిలో జరిగే జాతీయ స్థాయి ఏఐ హ్యాకథాన్ కార్యక్రమాల్లో పాల్గొనున్నారని, ఆయా మార్గాల్లో పారిశుధ్యం, రోడ్ల మరమత్తులు తక్షణం చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నగరపాలక సంస్థ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. గురువారం ముఖ్యమంత్రివర్యులు పర్యటించే ప్రాంతాల్లో ఆర్డీఓ శ్రీనివాస్, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, అధికారులతో కలిసి పర్యటించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శుక్రవారం ఆర్వీఆర్ అండ్ జేసి కాలేజిలో జరిగే జాతీయ స్థాయి ఏఐ హ్యాకథాన్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం జిందాల్ అర్బన్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ని పరిశీలిస్తారన్నారు. కనుక ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.

# గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటిస్తున్నా






(మొదటి పేజీ తరువాయి)

అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిస చేసి... సమాజాన్ని పీడిస్తున్న మాఫియాను తరిమేద్దామని సీఎం పిలుపునిచ్చారు.

**రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే ఆస్తుల జప్తే**

ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. "అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతున్నాం. ప్రపంచంతో పోటీ పడాల్సి ఉంది. ఈ తరహా సమస్యలు పెరిగితే ఇబ్బందులు వస్తాయి. గంజాయి రవాణ, సాగు చేసే వారికి అల్టిమేటం జారీ చేస్తున్నా. సాగుచేసినా, బయట నుంచి తీసుకువచ్చి విక్రయించినా సహించేది లేదు. ఏజెన్సీ ఏరియాలో గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయాలు చూపాం. ఇంకా అదే పని చేస్తామంటే చూస్తూ ఊరుకోం. టెక్నాలజీతో డ్రోన్లు వినియోగించి నేర నియంత్రణ చేస్తున్నాం, సీసీటీవీ కెమెరాలతో నేరాలు జరక్కుండా చూస్తున్నాం. కేసులు పెట్టడమే కాదు.. గంజాయి, డ్రగ్స్ విక్రయించిన వారి ఆస్తులు కూడా జప్తు చేస్తాం. జప్తు చేసిన ఆస్తుల నుంచి వచ్చిన ఆదాయంతో డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు.. అవగాహన కల్పించేందుకు వినియోగిస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**డ్రగ్స్, గంజాయి సమస్య కూటమికి వారసత్వంగా వచ్చింది**

గత ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చంద్రబాబు గుర్తు చేశారు. "వైసీపీ హయాంలో డ్రగ్స్ కు నిలయంగా రాష్ట్రం మారిపోయింది. విశాఖ కేంద్రంగా గంజాయి రవాణా చేశారు. ఆంధ్రా బ్రాండ్ ను దెబ్బ తీశారు. గత ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా మాదక ద్రవ్యాల నివారణపై సమీక్ష చేయలేదు. గంజాయి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమమూ చేపట్టలేదు. డ్రగ్స్ గురించి పోరాడితే కేసులు పెట్టారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేశారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయి, డ్రగ్స్ సమస్య కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చింది. కష్టనష్టాలను ఎదుర్కోంటూ రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యతను తీసుకున్నాం. రాజకీయాల్లో ఉండే వ్యక్తులు ఆదర్శంగా ఉండాలి. కానీ గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లతో మాజీ సీఎం చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నారు.. పరామర్శిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకుంటే దాన్ని తొలగించి కట్టడి చేస్తాం. గంజాయి విక్రయించేవారిని.. వారికి సహకరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. గంజాయి నిర్మూలనకు ప్రతిపక్షాలూ ముందుకు రావాలి. ప్రజలకు మంచి చేసి ఓట్లు వేయించుకోవాలి. అంతే కానీ.. గంజాయి బ్యాచ్ ను సపోర్టు చేస్తూ తప్పుడు కార్యక్రమాలు చేయొద్దు." అని ముఖ్యమంత్రి హితవు పలికారు.

**మత్తులో మానవ మృగాలుగా మారుతున్నారు**

గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత నిర్వీర్యమవుతుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడితే తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటు మనిషి మృగంగా మారతాడు. గంజాయి, డ్రగ్స్ సేవించే వ్యక్తులు సమాజానికి, తల్లితండ్రులకు పెద్ద సమస్యగా మారతారు. పిల్లలు, తల్లులు, చెల్లెళ్ల పైనా దాడులు చేస్తున్నారు. మూడేళ్ల పసికందులపైనా మానవ మృగాల్లా మారి అత్యాచారాలకు పాల్పడుతున్నారు. వీళ్లను ఎలా క్షమిస్తాం.? ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. 2047కి తెలుగు జాతి నెంబర్ వన్ గా ఉండాలన్నదే నా ఆకాంక్ష. అందుకే ఇప్పటి నుంచే గంజాయి వంటి సమస్యల్ని పరిష్కరించుకుని ముందడుగు వేయాలి." అని సీఎం అన్నారు.

**మత్తు నుంచి యువతను బయటకు తెస్తాం**

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల బారిన పడిన యువతను బయటకు తెచ్చేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "దేశంలో ఉత్పత్తి అవుతున్న గంజాయిలో ఒడిశా, ఏపీలోనే 50 శాతం సాగు అవుతోంది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయికి కేంద్రంగా విశాఖ ఉండటం అత్యంత బాధాకరం. మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంలో 2 శాతాన్ని మాదకద్రవ్యాల నియంత్రణకు ఖర్చు చేస్తున్నాం. మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారం పెద్ద ఎత్తున చేస్తున్నాం. విశాఖ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతిలలో ఎన్డీపీఎస్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెడుతున్నాం. అన్ని జిల్లాల్లోనూ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్లు పెట్టాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేశాం. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూడు ప్రాంతాల్లో డీ-అడిక్షన్ సెంటర్లతో పాటు.. రాష్ట్రంలో 56 డీఅడిక్షన్ సెంటర్లు పెడుతున్నాం. గంజాయి నివారణకు ప్రజలూ సహకరించాలి. సెలబ్రిటీలు కూడా వీటికి వ్యతిరేకంగా ప్రజాచైతన్యం కోసం ప్రచారం చేయాలి. కోదాడ వద్ద జరిగిన ఓ ఘటనలో ఓ తల్లిపడిన ఆవేదన చాలా బాధ కలిగించింది." అని చంద్రబాబు అన్నారు.


**డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లు**

మత్తుపదార్థాలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు బాధ్యత తీసుకోవడమే కాదని.. దీనికి ప్రజా మద్దతు కూడా అవసరమని చంద్రబాబు అన్నారు. ప్రజా పోలీసింగ్ ద్వారానే డ్రగ్స్, గంజాయిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టగలమని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేసిన ఈగిల్ టాస్క్ ఫోర్సు ఫిర్యాదుల కోసం వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ టోల్ ఫ్రీ, వాట్సప్ నెంబరును ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. టోల్ ఫ్రీ నెంబరు 1972, వాట్సప్ నెంబరు 8977781972లను సీఎం విడుదల చేశారు. ఈ నెంబర్లకు సమాచారం అందించి డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సీఎం పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నివారణకు పని చేసిన వివిధ వ్యక్తులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు సన్మానించారు.









## బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ

**వైసిపి రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ అశోక్**

**మేజర్ న్యూస్ పిడుగురాళ్ల :**

ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు, అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూన్నారు అని వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి చింతలపూడి అశోక్ అన్నారు. రీకాలింగ్ చంద్రబాబు బూస్ మ్యానిఫెస్టో" పేరుతో చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ వై.యస్.ఆర్.సీ.పీ 5 వారాల బృహత్తర కార్యక్రమం చేపట్టబోతుంది అని అన్నారు. దీనికి సంబంధించి క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ. ఇంటింటికీ కూడా దిన్ని చేర్చేలా కార్యక్రమం ప్రారంభం చేస్తామని డా అశోక్ కుమార్ తెలియజేశారు.

## తమ్ముళ్లూ.. .ఇక పదండి..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి కూడా భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఒక్క కేంద్ర మంత్రులకు మాత్రమే మినహాయింపు ఉంటుందన్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక వెబ్ సైట్‌ను రూపొందిస్తున్నామన్నారు ప్రజల మధ్యకు వెళ్లే.. ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ.. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను.. వివరించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అంతేకాదు.. గత ఐదేళ్ల పాలనకు.. ప్రస్తుత కూటమి పాలనకు మధ్య తేడాలను చూపించాలని పేర్కొన్నారు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పేర్కొనాలని తమ్ముళ్లకు తేల్చి చెప్పారు. ప్రధానంగా గత ఏడాది కాలంలో ప్రజలకు జరిగిన లబ్ధి, వారు పొందుతున్న పథకాలు, సంక్షేమంపై ఆధారపడిన కుటుంబాలు.. ఇలా అన్ని వివరాలను తెలుసుకోవాలని నిర్ణయించారు. దీని ఆధారంగానే ఎమ్మెల్యేలకు మార్కులు ఉంటాయన్నది ప్రస్తుతం టీడీపీలో జరుగుతున్న చర్చ.

ఇప్పటి వరకు చంద్రబాబు అనేక సార్లు నాయకులకు ఇదే సూచన చేశారు.కానీ, అందరూ వింటున్నారు.. పెడ చెవిన పెడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. వెబ్ సైట్‌లో ఫొటోలు, ఆధారాలను కూడా పొందు పరిచే కాలమ్‌ను ఏర్పాటు చేస్తారు. అంటే.. ఎమ్మెల్యేలు ఎక్కడా తప్పు చేయకుండా వారు ఖచ్చితంగా ప్రజలను కలుసుకుని తీరాల్సిన పరిస్థితిని కల్పించనున్నారు. ప్రజల వద్దకు వెళ్లకుండా.. ఇంటి నుంచే కాలం గడిపే వారికి.. ఇది శరాఘాతం కానుంది. %ూశ్రీంశీ =ముఃం% - ట్రంప్ కు కంటిమీద కునుకుపట్టని పని ఇరాన్ చేసేసిందా? అంతే కాదు.. మొక్కుబడిగా కూడా దీనిని చేపట్టేందుకు అవకాశం లేదు. మొత్తంగా చంద్రబాబు చాలా వ్యూహాత్మకంగానే ఎమ్మె ల్యేలను ముందుకు నడిపించేందుకు, ప్రజల మధ్యకు వెళ్లేందుకు కీలక వ్యూహ రచన చేశారు. మరి ఎంత మంది ఎమ్మెల్యేలు ఈ రేసులో సక్సెస్ అవుతారన్నది చూడాలి. అయితే.. కొందరు ఇప్పటికే యాక్టివ్‌గా ఉన్నారు. గుడివాడ, బాపట్ల, పరుచూరు, శ్రీకాకుళం, విజయవాడ తూర్పు, గుంటూరు వెస్టు వంటి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ప్రజలకు చేరువగానే ఉన్నారు.

**తాజా సర్వేల ఎఫెక్ట్..!**

తాజాగా కొన్ని సర్వేల్లో వెల్లరించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు ఎమ్మెల్యేలను ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పును కూటమి సర్కార్ సద్వినియోగం చేసుకుందా లేక చతికిలపడుతోందా అన్న దానిపై పలు సర్వేలు వచ్చాయి. వీటిలో ప్రభుత్వ పనితీరుకు మంచి మార్కులే పడుతున్నా ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం జనం పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తిగానే కనిపిస్తున్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలతో పాటు పలు సందర్భాల్లో ఎమ్మెల్యేలను అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలని, జనంలో ఉండాలని కోరుతూనే ఉన్నారు. అయినా ఇప్పటికీ చాలా మంది ఎమ్మెల్యేలు చంద్రబాబు మాటల్ని లైట్ తీసుకొంటున్నారన్న చర్చ జరుగుతోంది. ఇదే విషయం తాజా సర్వేలు కూడా కుండబద్దలు కొట్టేశాయి. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఏడాది పాలనపై మరోసారి మంత్రులతో చర్చించిన చంద్రబాబు.. అనంతరం కీలక నిర్ణయం ప్రకటించారు. జూలై 1 నుంచి ఎన్డీయే ఎమ్మెల్యేల్ని జనంలోకి పంపాలని నిర్ణయించారు.. ప్రభుత్వం ఎంత బాగా పనిచేసినా దాన్ని చెప్పుకోవడంలో విఫలమైతే ప్రజలు ఆదరించరనే విషయాన్ని గుర్తించాలని ఎమ్మెల్యేలకు ఆయన సూచిస్తున్నారు. కాబట్టి జూలై 1 నుంచి ఎమ్మెల్యేలను జనంలోకి పంపడానికి వీలుగా కొత్త కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రకటించబోతున్నారు తాజా సర్వేల్లో ఎమ్మెల్యేల పనితీరుపై ఎక్కువగా ఆరోపణలు రావడం, తాను చేయిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వేల్లో సైతం ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వస్తుండటంతో ముందుగా ప్రక్షాళన వారి నుంచే మొదలుపెట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. తిరిగి అదే ప్రజల వద్దకు వెళ్లి తాము చేసిన మంచి పనుల్ని చెప్పుకునేలా, అలాగే ప్రభుత్వం విజయాల్ని సైతం వివరించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

## పిఎండిఎస్ వేసుకోవాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మిరప, ఇతర ఆహార పంటలు, వాణిజ్య పంటలు సాగు చేసే రైతులందరూ ముందుగా పీఎండీఎస్ వేసుకోవాలని రాష్ట్ర అభ్యుదయ రైతు అవార్డు గ్రహీత దర్శి శేషారావు కోరారు. వర్షాలు పడుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రకాల విత్తనాలు చల్లి 45 రోజుల తర్వాత భూమిలో కలయ దున్నడం ద్వారా భూమికి భూసారం పెరుగుతుందన్నారు. తద్వారా కర్బన్ శాతం పెరుగుతుందన్నారు. నేల ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. పొడి వాతావరణంలో అయినా పైరు పచ్చగా ఉంటుందన్నారు. పైరుకు కు నష్టం రాదన్నారు. అధిక వర్షాలు కురిసిన మొక్కలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఎటువంటి నష్టం జరగదన్నారు. మిరప పంట వేసేవారు ఇప్పుడైనా పిఎండిఎస్ చల్లుకోవచ్చునన్నారు. ప్రత్తి, ఇతర ఆపరాల పంటలు వేసేవారు ప్రధాన పంటతోపాటు సమాంతరంగా ఐదు ప్రధానమైన పంటలు విత్తుకోవాలన్నారు. తీగజాతి పైరు, గింజ జాతి పైరు చెట్టు జాతి పైరు వేసుకోవాలని శేషారావు వివరించారు.

## చిలకలూరిపేట నియోజకవర్గం పరిశీలికుడుగా
# కళ్ళం రామాంజిరెడ్డి



వెల్దుర్తి మేజర్ న్యూస్ : టీడీపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలికుడిగా వెల్దుర్తి మండలానికి చెందిన కళ్ళం రామాంజి రెడ్డిని ఇటీవల పార్టీ అధిష్టానం నియమించింది. తనపై నమ్మకంతో సీఎం చంద్రబాబు నాయుడు చిలకలూరిపేట నియోజకవర్గం పరిశీలికుడిగా నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనలు సలహాలతో.. గ్రామ కమిటీ, మండల కమిటీల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## ప్రభుత్వ విద్యలో
# సమూల మార్పులకు శ్రీకారం
### - ఎమ్మెల్యే జూలకంటి





వెల్దుర్తి మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గురువారం విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా మన బడి - మన భవిష్యత్తు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ప్రతి శనివారం విద్యార్థులకు యోగా, కౌమారదశ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, సోషల్ ఎవైర్నెస్ పై ప్రత్యేక అవగాహన తరగతులు వంటివి పూర్తి స్థాయిలో పాఠశాలల్లో అమలు చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విద్యాశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ పరిధిలోని విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల
# శిబిరమును వినియోగించుకోండి

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మరియు పరిసర గ్రామ ప్రజలకు దోస్త్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30 వ తేదీ. సోమవారం నాడు దుగ్గిరాల గ్రామంలోని జంపాల కాంప్లెక్స్ నందు ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్యశాల గూడవల్లి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరమునందు పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాలు, .గ్లూ కోమా వంటి లోపాలు ఉన్న వ్యక్తులకు వైద్య సలహాలు ఇవ్వబడునని, అవసరమైన వారికి చికిత్స కోసం గూడవల్లి ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాలలో ఆపరేషన్ నిర్వహించి కళ్ళజోళ్లు అందజేయడం జరుగుతుందన్నారు.దుగ్గిరాల మండలంలోని దుగ్గిరాల, చింతలపూడి, పెనుమూ లి,మంచికలపూడి, కేఆర్ కొండూరు గ్రామ ప్రజలు దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి పరీక్షల శిబిరమును వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## కార్యకర్త కుటుంబానికి
# రూ.3,08,403/- చెక్కు అందజేత



- లేఖ ద్వారా సందేశం ఇచ్చిన సీఎం చంద్రబాబు
- కార్యకర్తలకు భరోసా అందిస్తాం
- ఎమ్మెల్యే జూలకంటి

వెల్దుర్తి మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు, టిడిపి కార్యకర్తలకు, వారి కుటుంబాలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అనేకసార్లు భరోసా అందించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న పశు వేముల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బెజవాడ రమేష్ కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా రూ. 3,08,403/- విలువ గల చెక్కును బుధవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నేపథ్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్త కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ ద్వారా ధైర్యం చెప్పారు. ఈ లేఖలో ఆయన స్పందిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం, వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే, ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలం, కష్టపడగలం, జీవితాన్ని సాఫల్యం చేసుకోగలమని, కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే, కుటుంబం మొత్తం కలత చెందుతుంది, మీ కుటుంబంలో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం నిజంగా బాధాకరమని ఆయన అన్నారు. మీకు కష్టం ఎదురైనప్పుడు, మీ కుటుంబాన్ని పెద్దకొడుకుగా ఆదుకుంటానని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. ఆ మాట ఇప్పుడు నిలుపుకుంటున్నానని ఆసుపత్రి ఖర్చుల కోసం, తన వంతుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 3,08,403/- మంజూరు చేశారు. ఈ సహాయం, మిమ్మల్ని సత్వరంగా సంపూర్ణ ఆరోగ్యవంతుల్ని చేసి, మీ కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జీవించేలా ఉపయోగ పడుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో భాగంగా పేదలకు, కార్యకర్తలకు టిడిపి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా వారికి ఆపద ఎదురైనప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో మత్తు పదార్థాలపై
# అవగాహన సదస్సు





సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలంలోని ధూళిపాళ్ల వద్ద ఉన్న లయోలా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగము, అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మద్యపానం ,డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించడానికి ఎక్సైజ్ స్టేషన్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగినది. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు విద్యార్థులకు మద్యం మరియు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ప్రభావం మరియు నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ ఈ డ్రగ్స్ ,మత్తు పదార్థాల వినియోగం వలన మానవ శరీరంలోని అన్ని వ్యవస్థలు దెబ్బతింటాయని ముఖ్యంగా కాలేయం, మెదడు, గుండె వంటి ప్రధాన అవయవాలు రోగగ్రస్తమవుతాయని, క్యాన్సర్ , మధుమేహం , రక్తపోటు, వంధ్యత్వం, అల్సర్లు వస్తాయని,ఉద్రేకాలు అదుపుతప్పి కోపం ,చిరాకు, అసహనం వంటి మానసిక రుగ్మతలు రావడం ఏకాగ్రత లోపించడం , నిద్రలేమి,మతిమరుపు వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆర్థికంగా చితికి పోవడం వలన అప్పులు పాలు కావడం,దొంగతనాలకు పాల్పడడం నేరాల్లో ఇరుక్కుని జైలు పాలు కావడం జరుగుతుందన్నారు. ఇలా అనేక శారీరక, మానసిక,సామాజిక , ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి మద్యపానం చేసేవారి జీవితం నరకప్రాయం అవుతుందని చెప్పడం జరిగింది. గంజాయి వంటి డ్రగ్స్ సంబంధిత నేరాలలో గరిష్టంగా 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అందువలన విద్యార్థులు మద్యానికి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు అధ్యాపకుల చెప్పే మంచి విషయాలను పాటించాలని జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకుసూచించడం జరిగింది. ఈ మద్యపానానికి డ్రగ్స్ కు దూరంగా ఉంటామని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావు మాట్లాడుతూ మన ప్రవర్తన క్రమశిక్షణతో ఉండాలని అనవసరంగా డ్రగ్స్ జోలికి వెళ్లి కేసులలో ఇరుక్కుని జైలు పాలు కావద్దని హెచ్చరించారు. సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ అయిన డాక్టర్ బి లక్ష్మణరావు మాట్లాడుతూ డ్రగ్స్ వలన శరీరం ఆరోగ్యం సర్వనాశనం అవుతాయని అన్ని అవయవాలు ఈ డ్రగ్స్ ప్రభావానికి లోనై చిన్న వయసులోనే మృత్యువాత పడతారని చెప్పారు. డ్రగ్స్ కు అలవాటైన వారు కౌన్సిలింగ్ మరియు డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ నుంచే బయటపడవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు విద్యార్థుల సత్తెనపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై నాగలక్ష్మి సిబ్బంది దాసు ఖాజా, హనుమ, ఆనంద్,శివ పాల్గొన్నారు.

### ప్రతిభ కనబరిచిన

# విద్యార్థినికి ఆర్థిక సహాయం

- రేవేంద్రపాడు విద్యార్థినికి మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా చెక్కు అందజేత
- పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల. టాపర్ గా నిలిచిన విద్యార్థిని గం పా ఉమామహేశ్వరి



దుగ్గిరాల, మేజర్ న్యూస్. దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యనుభ్యసించిన గంపా ఉ మామహేశ్వరి కి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో సాధించిన మెజార్టీతో 91 వేల 413. చెక్కును రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా గురువారం అందజేశారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో దుగ్గిరాల మండల.టాపర్ గా నిలిచిన గం పా ఉమామహేశ్వరి కి మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా రేవేంద్రపాడు ఎంపీటీసీ కొప్పుల మధుబాబు 91 వేల 413 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు రేవేంద్రపాడు . జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యను అభ్యసించిన ఉ మామహేశ్వరి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 575 మార్కులు సాధించి మండలంలో టాపర్గా.. నిలవడంతో ఆర్థిక సహాయాన్ని అందుకున్నారు. మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ సాధించిన మెజార్టీతో నగదు బహుమతి అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, మాట ప్రకారం ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా చెక్కును ఉమామహేశ్వరికి అందజేసినట్లు ఎంపీటీసీ మధుబాబు తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనకు అండగా నిలవడం పట్ల మంత్రి నారా లోకేష్.కు ఎంపీటీసీ కొప్పుల మధుబాబు కు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### పాఠశాల విద్యార్థునులకు

## ఐరన్ మాత్రలు పంపిణీ

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థు నులకు గురువారం పాఠశాల హెచ్ఎం ఎస్. శోభా దేవి ఆధ్వర్యంలో ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. పిల్లల ఎదుగుదలకు ఐరన్ ఎంతో అవసరం ఉంటుందన్నారు. ఐరన్ లోపం లేకుండా ఉ ండేందుకు ఆరోగ్యశ్రీ కార్యకర్తల ద్వారా పాఠశాలలోని విద్యార్థు నులకు ఐరన్ మాత్రలను అందజేశారు.

### డ్రగ్స్ రహిత

## సమాజ స్థాపనకు కృషి చేయండి

- సీఐ రమేష్ బాబు




తెనాలి, మేజర్ న్యూస్ :మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని త్రీ టౌన్ పోలీసులు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జేఎంజే కళాదర్శకుడు విద్యార్థులు, ఎన్ సిసి విభాగం విద్యార్థులు కళాశాల వద్ద నుండి చెంచుపేట లోని ఉమేష్ చంద్ర విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. మాదక ద్రవ్యాలు సేవించడం ద్వారా ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు జీవితం పతనం అవుతుందన్నారు. కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యేవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ డాక్టర్ శాంత మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలలో చిక్కుకొని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన అనే అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ డాక్టర్ రోజలీనా, రెడ్ క్రాస్ కమిటీ కన్వీనర్ డాక్టర్ పాటిబండ్ల హేమలత, ఎన్ సిసి ఆఫీసర్ ఎస్తేరు రాణి, పలువురు అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్

## ప్రమాణ స్వీకారానికి హాజరైన చీఫ్ విప్ జీవి





వినుకొండ మేజన్ న్యూస్ : వినుకొండ పట్టణం నందు గురువారం రోజు జరిగినటువంటి ఫర్టిలైజర్స్ & పెస్టిసెడ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం లో ఏపీ పెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ సెక్రెటరీ అసోసియేషన్ న్యూఢిల్లీ వారు అయినటువంటి వజ్రాల వెంకట నాగిరెడ్డి పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులుగా కొండపల్లి బ్రహ్మయ్య గౌరవ అధ్యక్షులు కట్టమూరు శ్రీనివాసరావు సెక్రటరీగా మాదాల శివ కోటేశ్వరరావు ట్రెజరర్ బింగి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు పశువులేటి ఏడుకొండలు జాయింట్ సెక్రెటరీ సుగ్రీవ మల్లికార్జునరావు ఈ కార్యవర్గ సభ్యులను అభినందిం చారు.జీవి మాట్లాడుతూ, నాణ్యమైన ఎరువులు, పురుగులమందులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో ఈఅసోసియేషన్ కృషి అభినందనీయమన్నారు.నూతన కార్య వర్గం రైతులప్రయోజనాలను పరిరక్షిస్తూ, వారికి మరింత మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు అసోసియేషన్ సభ్యులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.



### జులాయి9న జరిగే

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలి - ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

నరసరావుపేట మేజర్ న్యూస్ : ఈరోజు వినుకొండ రోడ్డు బేవరేజ్ కార్పొరేషన్ వద్ద జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత సమ్మెను విజయవంతం చేయాలని అందరికీ కరపత్రాలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు దేశ సంపదను ఆదానే అంబానీలకి తాకట్టు పెడుతూ అప్పనంగా దేశ సంపదని అప్పజెవటాన్ని కార్మిక సంఘాలుగా ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని రద్దు చేయాలని పెరిగినటువంటి ధరలను తగ్గించాలని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య పార్టీ కార్యదర్శి సత్యనారాయణ రాజు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా ఏఐటీయూసీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి లక్ష్మారెడ్డి నాగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ అవగాహన

నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేటలోని నూతన గవర్నమెంట్ హాస్పిటల్‌లో "ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్" సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈకార్యక్రమంలో డాక్టర్ సురేష్ కుమార్ (మెడికల్ సూపరింటెండెంట్), డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి (హెచ్ డి ఎస్ సభ్యుడు), డాక్టర్ సతీష్ (సైకియాట్రిస్ట్), డాక్టర్ పవిత్ర (సైకియాట్రిస్ట్), డాక్టర్ పార్థసారథి, షారన్, కిరణ్మై (డి ఎం హెచ్ పి సిబ్బంది), పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, ఫార్మా విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు మరియు పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, డ్రగ్స్ బానిసత్వ నివారణకు అవసరమైన జాగ్రత్తల గురించి వివరించారు. అవసరమైన వైద్య సహాయం కోసం గవర్నమెంట్ హాస్పిటల్‌లోని డీ–అడిక్షన్ విభాగాన్ని సంప్రదించాలని కోరారు.

### పిచ్చి వేషాలు వేస్తే

## ఎంతటి వారినైనా సహించేది లేదు

● జూలకంటి ● వైసీపీ చేష్టలపై ఎమ్మెల్యే జూలకంటి ఫైర్



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మండలంలోని ఏకోనాంపేట గ్రామంలో గురువారం మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే వద్దకు వచ్చి తాగునీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం తరుపున వేసిన నీటి బోర్లు నుంచి చుక్క నీరు రాకుండా వైసీపీ నాయకులు అడ్డుకుంటున్నారని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే వద్ద అవేదన వ్యక్తం చేశారు. అలానే నీటి పైపులను కోసి, నీటి మోటర్ ను బోరు బావిలో పడేశారని వాపోయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి.. ఇంత జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని విజయపూరి సౌత్ ఎస్సై అశోక్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఇటువంటి దాష్టికాలకు పాల్పడుతున్న వారిపై విచారించి, కేసు నమోదు చేయాలని కోరారు. తక్షణమే గ్రామంలో పర్యటించి, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే జూలకంటి ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

తెనాలి, మేజర్ న్యూస్ : టీడీపీ తెనాలి నియోజకవర్గ విస్తృత స్థేర్ సమావేశం స్థానిక ఎన్వీఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కార్యాలయం వర్గాలు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని చెప్పారు. నియోజక వర్గంలోని అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.





## మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం పై అవగాహన సదస్సు

ఈపూరు మేజర్ న్యూస్ :వినుకొండ నియోజకవర్గం లోని ఈపూరు పట్టణంలో బుధవారం రోజు నిర్వహించిన మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం" ను పురస్కరించుకొని ఈపూరు మండల కేంద్రం లో జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు మండల స్థాయి అధికారులు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం, మానవహారం మరియు వాకథన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేయడం జరిగింది. ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ తరుపున ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### మైనింగ్ క్వారీ పేలుళ్ల పై

# ఆర్డీఓ క్షేత్ర స్థాయి పరిశీలన





యడ్లపాడు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆర్డీఓ మధులత గురువారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. గ్రామానికి చెందిన జి శ్రీనివాసరావు, ఎస్ రవి, ఎమ్ రాజు తదితరులు ఇచ్చిన ఫిర్యాదు వివరాలు తెలుపుతూ కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, అయితే గ్రామ సమీపంలోని సర్వేనెంబరు 240/10 లో మైనింగ్ కొండ, క్వారీలు ఉన్నాయని, తద్వారా క్వారీలో మైనింగ్ మరియు లీజ్ అగ్రిమెంట్లు లేకుండా అమోనియా, యూరియా, ఎలక్ట్రికల్ డిటోనేటర్లలను ఎక్కువగా వినియోగించుతూ బ్లాస్టింగ్లు చేస్తున్నారని, వీటి కారణంగాగృహాలు బీటలు వారుతున్నాయని, దీని కారణంగా విపరీతంగా దుమ్మువస్తుందని, దీనివల్ల చిన్న పిల్లలకు, పెద్దవయస్సు వారికి కొత్త వ్యాధులు వస్తున్నాయని, దుమ్ము వల్ల పంటలు లేవని, బ్లాస్టింగ్ సమయంలో రాష్ట్రగృహాలపై పడుతున్నాయని, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం ఎక్కువగా ఉండటం త్రాగు నీరు కలుషితం అవ్వటం జరుగుతుందని,విచ్చలవిడిగా అనుమతులు లేకుండా రాయి రవాణ చేస్తున్నారని, ఏమైనా అంటే పోలీసులను ఉసిగొల్పుతున్నారని, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. మట్టిని, రాయిని తీసి లోతైన గుంటలు పెడుతున్నారని, పశువులు, స్కూలుకు వెళ్ళే పిల్లలు పడి చనిపోతున్నారని, బాగా లోతు తీయటం వల్ల పొలాలకు నీరు అందటం లేదని, ఇందులో మొత్తం 17 మంది నిర్వాహకులు ఉన్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరటం జరిగిందన్నారు. వీటన్నిటిపై క్షేత్రస్థాయిలో అర్డివో మధులత పరిశీలించారు. ఫిర్యాదు దారుల వద్ద నుండి వివరాలు అడిగి తెల్సుకున్నారు. మైనింగ్ వారు సరైన సమాదానాలు ఇవ్వలేకపోవటం వలన వారిని పూర్తిస్థాయిలో రికార్డులు తీసుకుని కార్యాలయానికి రావాలని అదేశించారు. కార్యక్రమంలో మైనింగ్ టిఎ కళ్యాణి, మైనింగ్ సర్వేయర్ రవితేజ, తహశీల్దార్ విజయశ్రీ, ఎంపీడివో వి హేమలతాదేవి, సర్వేయర్ సురేంద్రనాద్, అర సుబ్బారావు, పంచాయితీ కార్యదర్శి బాపిరాజు, విఆర్వో కోటిలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

పెదకూరపాడు (మేజర్ న్యూస్) : డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసిల్దార్ ధనలక్ష్మి ఎంపీడీవో సోమయాజులు అన్నారు. గురువారం సాయంకాలం అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ విఆర్వోలు, ఆశా కార్యకర్తలు, అభినందన కాలేజీ విద్యార్థులు, కాకతీయ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్‌లో ఘనంగా ముగిసిన

# ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరం



గుంటూరు,రూరల్ మేజర్‌న్యూస్: చేబ్రోలు మండలం వడ్ల మూడి విజ్ఞాన్స్ యూని వర్సిటీ లో ఎన్‌సీసీ 25-ఏ బెటాలియన్ ఆధ్వర్యం లో 10 రోజుల పాటు నిర్వహించిన వార్షిక శిక్షణశిబిరం ఘనంగా ముగిసిందని గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్షిక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి హాజరైన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సీఎస్ సిద్ధు మాట్లాడుతూ కేడెట్లను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంతేకాకుండా నాయకత్వ లక్షణాలు, శాస్త్రీయ క్రమశిక్షణ, సాంస్కృతిక అవగాహన కూడా పెంపొందించామన్నారు. ఈ శిబిరంలో గుంటూరు గ్రూప్‌కు చెందిన 15 కాలేజీలు, 30 పాఠశాలల నుండి 640 మంది ఎన్‌సీసీ కేడెట్లు, అలాగే 50 మంది సివిల్ మరియు ఆర్మీ సిబ్బంది పాల్గొన్నారని వెల్లడించారు. ఈ శిక్షణా శిబరంలో ప్రధానంగా కేడెట్లకు అబ్‌స్టాకిల్ ట్రైనింగ్, మ్యాప్ పఠనం, ఆయుధ శిక్షణ మరియు కాల్పుల అనుభవం, శారీరక వ్యాయామాలు, డ్రిల్ శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు మరియు పోటీలు, ప్రత్యేక అవగాహన సెషన్లు మరియు ఉపన్యాసాలను నిర్వహించామన్నారు. అంతేకాకుండా గుంటూరులోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు ఆధ్వర్యంలో భారత సైన్యంలో చేరికపై ప్రేరణాత్మక ఉపన్యాసం, జిల్లా వైద్య %-% ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా నివారణపై అవగాహన, కరంట్ అఫైర్స్ సెషన్, సైబర్ భద్రతపై అవగాహన, తెనాలి అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిసురక్షా మరియు అగ్నిమాపక పద్ధతులు, సిబార్ డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో దంత ఆరోగ్యంపై అవగాహన, 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స మరియు అత్యవసర స్పందన శిక్షణ, చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వినియోగ నివారణపై అవగాహన, గన్నవరం 10 వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలోవిపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. చౌడవరంలోని ఆర్వీఆర్ జేసీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ సహకారంతో సురక్షితమైన వాతావరణంలో కేడెట్లకు లైవ్ ఫైరింగ్ శిక్షణ అందించామన్నారు. అనంతరం ఈ వార్షిక శిక్షణ శిబిరం విజయవంతంగా జరిగేలా చేయడంలో విజ్ఞాన్ యూనివర్శిటీ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఇక్కడ లభించిన మౌలిక వసతులు, భద్రమైన వసతి, శిక్షణకు అనుకూల వాతావరణం మరియు విద్యా-శారీరక అభివృద్ధికి అనువైన వేదిక శిబిర విజయానికి దోహదం చేశాయన్నారు.

# ప్రజల అవగాహనతోనే మలేరియా నిర్మూలన సాధ్యం

## -సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్



అమర్తలూరు, మేజర్ న్యూస్ :అమర్తలూరు మండలం మోపర్రు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకా నాంచారయ్యసహాయ,సహకారాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మలేరియా నివారణ మాసోత్సవ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులు వాటి యొక్క నివారణ చర్యలు గురించి, దోమల పుట్టకుండా కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు ప్రజల అవగాహన పెంపొందించుకొనుట ద్వారా 2027 నాటికి మలేరియా కేసులను జీరోకు తేవచ్చునని 2030 నాటికి మలేరియా రహిత భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం కలుగుతుందని కోరారు.

## డ్రగ్స్ లేని రాష్ట్రం లక్ష్యంలో

# ఇప్పటికే 99శాతం విజయం: చీఫ్ విప్ జీవీ






వినుకొండ మేజన్ న్యూస్ : కూటమి ప్రభుత్వం వచ్చిన దగర్నుంచి డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం తీసుకుంటున్న చర్యల్లో 99 శాతం విజయం సాధించామని ప్రకటించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు. గత వైకాపా ప్రభుత్వం, జగన్ మత్తుపదార్థాలపై వచ్చే కమీషన్ల కోసం కక్కుర్తి పడి యువత భవితను నాశనం చేశారని, ఆ తప్పిదాలన మొత్తం సరిదిద్దుతున్నారని అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వినుకొండలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. నరసరావుపేట రోడ్డులోని ఐనవోలు పోలీస్ స్టేషన్ వద్ద నుంచి శివయ్య స్తూపం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ నుంచి తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు సాగింది. విద్యార్థులు, యువత ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన సదస్సులో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల్లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. గతంలో అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గత అయిదేళ్ల వైకాపా పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారడం చాలా బాధాకరం. గత పాలకులు ఉన్నప్పుడు 1775మంది యువత నిరాశ, నిస్పృహల్లో ఆత్మహత్య చేసుకున్నారు. కారణం గత పాలకులే. వారి అయిదేళ్ల పాలనలో దేశంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కడ దొరికినా వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే బైట పడేవి. ఏ రైతులు లాభసాటిగా లేరు. రాష్ట్రంలో ప్రతిరైతు నష్టపోయినా గంజాయి పండించిన రైతులు మాత్రం లాభపడ్డారు. గంజాయి రైతుల్ని ప్రోత్సహించిన చరిత్ర జగన్ ప్రభుత్వానిది. తెనాలిలో డ్రగ్స్‌కు అలవాటు పడి, ఆ నేరాల్లో ఉన్న వారికి జగన్ మద్దతు ఇచ్చాడు. ఏంటా నీచ సంస్కృతి. రౌడీలు, గంజాయి బ్యాచ్‌లకు జగన్ అండగా నిలిచాడు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదు. సిగ్గుపడాలి అలాంటి పనులు చేయడానికి. ఒక మాజీ సీఎం అలా కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం సిగ్గు చేటు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి ఈగల్స్ టీమ్ ఏర్పాటు చేసి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ముందుకు సాగుతున్నాయి. గంజాయి, డ్రగ్స్, గుట్కాల మాట వినిపిస్తే తాట తీస్తున్నారు. 99శాతం ఫలితాలు సాధించారు. మిగిలిన 1శాతం విషయంలో కూడా కఠిన చర్యలు తీసుకున్నారు. ఇదే పని నాడు ఎందుకు చేయలేక పోయారు. ఈమత్తు పదార్థాలపై వచ్చే కమీషన్ల కోసం రాష్ట్ర యువత భవిష్యత్‌ను నాశనం చేశారు. ఈగల్స్ ద్వారా కాలేజీల్లో ఈగల్స్ క్లబ్స్ పెట్టి గంజాయిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 1972 అనే టోల్‌ఫ్రీ నంబర్ ఇచ్చి ఎక్కడ గంజాయి వాసన కనిపించినా చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆ టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రజలు అందరు ఉపయోగించుకోవాలి. డ్రగ్స్ మహమ్మారిని పారదోలాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులు, ప్రజలందరిపై ఉంది. ఈగల్స్ క్లబ్ ద్వారా డ్రగ్స్‌ను అరికట్టినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు జీవీ ఆంజనేయులు.జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, సీఐ, ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగ మరియు

# అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాకథాన్



పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :ఈ రోజు న అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "వాకథాన్" కార్యక్రమం మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ "వాకథాన్" కార్యక్రమం నరసరావుపేటలోని మున్సిపల్ హై స్కూల్ నుండి పెరడ్ గ్రౌండ్ వరకు జరిగినది.ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు గంజాయి అనేది ఒక్క రాష్ట్ర సమస్య కాదని ఇది జాతీయ సమస్యగా మారిందన్నారు.గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు ఎవరైనా సేవిస్తున్నప్పుడు వెంటనే దానిని నివారించడానికి పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు.ఇది పోలీసు ఒక్కరే నివారిస్తారనుకుంటే అది చాలా తప్పు అన్నారు డ్రగ్స్ ను నివారించాలంటే సమిష్టి కృషితోనే సాధ్యమవుతుంది అని తెలిపారు. మనమందరం కలిసి ఒక గ్రూపుగాఏర్పడి డ్రగ్స్‌ను నివారించడానికి చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి సేవించే వారిని మాదకద్రవ్యాలను తీసుకున్న వారిని మనం దూరంగా పెట్టవద్దన్నారు వాళ్లు ఎందుకు గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు సేవిస్తున్నారు.. ఒకసారి వాళ్ళతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.స్కూల్ నుండి కాలేజికు వెళ్ళు సమయంలో కొత్త కొత్త వాటికి అలవాటు పడతారని అలాంటి అలవాటు పడిన సమయంలో వాటికి బానిసలుగా మారతారు అన్నారు.ఈ అలవాటు సరదాగా మొదలయ్యి వారి జీవితాన్ని వారే పూర్తిగా నాశనం చేసుకుంటారని తెలిపారు.యువతీ, యువకులు చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాల వైపు వెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.డ్రగ్స్ సేవించే వారిని చూసి ప్రతి ఒక్కరూ వాళ్ళను క్రిమినల్స్ లాగా చూడవద్దన్నారు.మన వంతుగా డ్రగ్స్ సేవించే వారిలో మార్పు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.యువతకు కుటుంబ సభ్యుల ప్రేమ కూడా ఎంతో అవసరం అని ప్రతి ఒక్కరూ గుర్తు గుర్తుపెట్టుకోవాలన్నారు. కాలేజీకి వస్తున్న సమయంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థి నడవడిక ఎలా ఉందనే విషయాన్ని గమనిస్తూ ఉండాలని అలా చేసినప్పుడే విద్యార్థి ఏం చూస్తున్నాడనేది మనకు అర్థం అవుతుందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. సమస్య వచ్చినప్పుడు మనకు ఎవరో ఒకరు మంచి సలహా ఇస్తే ఆ సమస్య ఇట్టే పోతుందని అలా కాకుండా వారిని వేరుగా చూస్తే సమస్య పెరుగుతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.మంచి వాళ్లతో సహవాసం ఐతే భవిష్యత్ మంచిగా ఉంటుందని చెడు వాళ్ళతో సహవాసం అయితే జీవితం చెడుగా మారుతుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ పి కంచి శ్రీనివాసరావు కలెక్టర్ పి అరుణ్ బాబు నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు ఏ ఆర్ అదనపుఎస్పీవి.సత్తిరాజు ,నరసరావు పేట డీఎస్పీ కెనాగేశ్వరరావు ఏ ఆర్ డి.ఎస్.పిమహాత్మా గాంధీ రెడ్డి , పల్నాడు జిల్లా ఈగల్ ఎస్సై శామ్యూల్రాజీవ్ ,స్కూల్,కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాట యోధుడు మందా కృష్ణ మాదిగ

**దుడ్డు రామకృష్ణ మాదిగ**



**దుర్గి మేజర్ న్యూస్ :**అలుపెరగని ఒంటరి పోరాట యోధుడు మందా కృష్ణ మాదిగ అని యంఆర్పీయస్ రాష్ట్రఅధి కారప్రతినిధి, పల్నాడు జిల్లా ఇంచార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రమైన దుర్గిలో ఏఐయల్సి చర్చి ఆవరణలో యంఆర్పీయఎస్ కార్యకర్తలస మావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ అధ్యక్షులుగా వ్యవహారించారు. రామకృష్ణ తన ప్రసంగంను కొనసాగిస్తూ ఏ.బి.సి.డి వర్గీకరణ కోసం 31 సంవత్సరాల పాటు ఉద్యమ పోరాటం చేసి వర్గీకరణ సాధించారు. ఆయన పోరాట పటిమను గుర్తించి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పద్మశ్రీ అవార్డును అందజేశారు. అలాగే మాదిగల చిరకాల కోరిక అయినటువంటి ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది తమ ప్రాణాలను ఉద్యమ పోరాటంలో పోగొట్టు కోవడం జరిగిందన్నారు. భౌతికంగా వారు మన మధ్య లేకపోయినా వారి ఆశయ సాధన కోసం ప్రతి మాదిగ బిడ్డ పనిచే యాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేస్తూ జులై ఏడో తారీఖున జరిగే ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత బస్టాండ్ సెంటర్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దుర్గి మండలం అధ్యక్షులు ఎండురి నాగరాజు మాదిగ, శ్యామ్, అక్కులు, కోటేశ్వరరావు, సంజయ్, అజయ్, మరియబాబు, బిక్షాలు, బుల్లి, అమృతరావు , అభిషేక్, దీప్, చినోడు, అన్నారావు, రత్నం, వెంకయ్య, ఎలీషా, దాస్, కిరణ్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గకి హెలిప్యాడ్ వద్ద గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
శు... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# విజ్ఞాన్స్‌లో ముగిసిన ఎన్‌సిపి వార్షిక శిక్షణ శిబిరం





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎన్‌సీసీ 25%-%ఏ బెటాలియన్ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు నిర్వహించిన వార్షిక శిక్షణ శిబిరం ఘనంగా ముగిసిందని గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్షిక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి హాజరైన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సీఎస్ సిద్ధు మాట్లాడుతూ కేడెట్లను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంతేకాకుండా నాయకత్వ లక్షణాలు, శాస్త్రీయ క్రమశిక్షణ, సాంస్కృతిక అవగాహన కూడా పెంపొందించామన్నారు. ఈ శిబిరంలో గుంటూరు గ్రూప్‌కు చెందిన 15 కాలేజీలు, 30 పాఠశాలల నుండి 640 మంది ఎన్‌సీసీ కేడెట్లు, అలాగే 50 మంది సివిల్ మరియు ఆర్మీ సిబ్బంది పాల్గొన్నారని వెల్లడించారు. ఈ శిక్షణా శిబరంలో ప్రధానంగా కేడెట్లకు అబ్‌స్టాకిల్ ట్రైనింగ్, మ్యాప్ పఠనం, ఆయుధ శిక్షణ మరియు కాల్పుల అనుభవం, శారీరక వ్యాయామాలు, డ్రిల్ శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు పోటీలు, ప్రత్యేక అవగాహన సెషన్లు ఉపన్యాసాలను నిర్వహించా మన్నారు. అంతేకాకుండా గుంటూరులోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసు ఆధ్యర్యంలో భారత సైన్యంలో చేరికపై ప్రేరణాత్మక ఉపన్యాసం, జిల్లా వైద్య %-% ఆరోగ్య శాఖ ఆధ్యర్యంలో మలేరియా నివారణపై అవగాహన, కరంట్ అఫైర్స్ సెషన్, సైబర్ భద్రతపై అవగాహన, తెనాలి అగ్నిమాపక శాఖ ఆధ్యర్యంలో అగ్నిసురక్షా అగ్నిమాపక పద్ధతులు, సిబార్ డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో దంత ఆరోగ్యంపై అవగాహన, 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ ఆధ్యర్యంలో ప్రథమ చికిత్స అత్యవసర స్పందన శిక్షణ, చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వినియోగ నివారణపై అవగాహన, గన్నవరం 10 వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ఆధ్యర్యంలో విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. చౌడవరంలోని ఆర్వీఆర్ %-% జేసీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ సహకారంతో సురక్షితమైన వాతావరణంలో కేడెట్లకు లైవ్ ఫైరింగ్ శిక్షణ అందించామన్నారు. అనంతరం ఈ వార్షిక శిక్షణ శిబిరం విజయవంతంగా జరిగేలా చేయడంలో విజ్ఞాన్ యూనివర్శిటీ ప్రధాన పాత్ర పోషించిం దన్నారు. ఇక్కడ లభించిన మౌలిక వసతులు, భద్రమైన వసతి, శిక్షణకు అనుకూల వాతావరణం మరియు విద్యా%-%శారీరక అభివృద్ధికి అనువైన వేదిక శిబిర విజయానికి దోహదం చేశాయన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్శిటీ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# అమ్మో... మెడికిల్ షాపులు...

### వైద్యం వికటించి యడ్లపాడులో చిన్నారి మృతి

### చిన్నారి మృతదేహంతో మెడికల్ షాప్ ఎదుట కుటుంబ సభ్యులు ధర్నా






**యడ్లపాడు,మేజర్ న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా మండల ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు కూతవేటు దూరంలో ఉన్న మెడికల్ షాప్ లో నిర్భయం గా వైద్యం పేరు తో పేద ప్రజల ప్రాణాలతో గత పదిహేను ఏళ్ళుగా చెలగాటం ఆడుతూ బాలిక నిండు ప్రాణం బలిగొన్న సంఘటన గురువారం చోటు చేసుకొంది. వివరాలలోకి వెళితే మండలం లోని జగ్గాపురం గ్రామానికి చెందిన బొంతు షాలిని(9) అనే బాలిక అనారోగ్యంతో యడ్లపాడు లోని శ్రీలక్ష్మి మెడికల్స్ షాపుకి ఈ నెల 17 వ తేదీ రాగా మెడికల్ షాప్ యజమాని సురేష్ ఇంజక్షన్ చేసినట్లు,అది కాస్త రియాక్షన్ రావడం తో స్థానిక వైద్యశాల కు తీసుకువెళ్లగా గుంటూరు తీసుకు వెళ్ళవలసిందిగా డాక్టర్ చెప్పారనిబంధువులు తెలిపారు. వెంటనే హుటాహుటిన గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్య శాలకు తరలించినట్లు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. దీనితో బాలిక మృతి చెందటానికి ఇంజక్షన్ రియాక్షన్ కారణమని ఆరోపిస్తూ ఆ బాలిక కుటుంబ సభ్యులు మెడికల్ షాప్ ఎదురు బాలిక పార్థివ దేహాన్ని ఉంచి పాపకు న్యాయం చేయాలి అని ధర్నా నిర్వహించారు. దీనితో పోలీసులు రంగప్రవేశం చేసి మెడికల్ షాప్ యజమాని సురేష్ ను స్టేషన్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయాలని బంధువులు డిమాండ్ చేశారు.మెడికల్ షాప్ యజమానికి వైద్యం చేసేందుకు ఎటువంటి అనుమతులు లేవని సమాచారం.ఎటువంటి అనుమతులు లేకుండానే మండలకేంద్రం లో నిర్భయంగా గత 15 సంవత్సరాలుగా వైద్యం చేస్తున్నా వైద్య శాఖ నిద్ర నటిస్తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్న సంబంధిత మెడికల్ షాప్ పైన, యజమాని పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.